రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వాటిని ప్రారంభించడం, రైతులకు సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటా సమగ్ర కుల గణన సర్వే, నర్సింగ్, పారామెడికల్ కాలేజీ, గ్రూప్-3 పరీక్షల నిర్వహణ సెంటర్లపై చర్చించారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు ఇవ్వనున్నట్లు మార్కెట్ కార్యదర్శి శంషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న గురునాయక్ జయంతి, 16న శనివారం వారంతపు సెలవు, 17న ఆదివారం సెలవు ఉందని, తిరిగి 18న సోమవారం మార్కెట్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ రోజులలో మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులను తీసుకు రావొద్దని సూచించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : జిల్లా గ్రంథాలయంలో గురువారం నుంచి 20 వరకు వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వ, పాటలు, రంగోళీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు పాల్గొన వచ్చని సూచించారు. మరింత సమాచారం కోసం 9494921357 నంబరులో సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: JANGAON
H.M.O.P. NO. 92 OF 2023
Between:
Salla Ravinder ...Petitioner
AND
Salla @ Devarakonda Sravanthi ...Respondent
To,
Respondent: Salla @ Devarakonda Sravanthi W/o Salla Ravinder, D/o Devarakonda Narsaiah, Aged: 34 Years, Occupation: Housewife, R/o EK PLAZA, Devarakonda Sravanthi, D/o Devarakonda Narsaiah, RR Footwear, Main Road, Thorrur (Depot) Opp: Sri Balaji Foot wear, Dist Mahabubabad.
NOTICE
That the above petitioner has filed the above case for Divorce against the respondent that earlier summons were send to you by this Hon'ble Court those were returned being unserved. Hence per court orders, this publication is being issued for your appearance in the above case which is posted to 29-11-2024 for your appearance before the above court in above case at 10:30 AM you are required to appear on the said date either in person or through An Advocate Failing which matter shall be heard and decided Ex-Parte.
(By order of the court)
Sd- **BIRRU SWAPNA, SYED IMRAN**
Advocates, Siddipet Road,
Opp. Gayathri Gardens Jangaon.
Cell: 9390592364, 8125499940.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బాధిత కుటుంబాలకు పరామర్శ


గంట్లకుంటలో బాధితులను ఓదార్చుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 13 : బాధితులు అధైర్య పడవద్దని అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్త చిలుక టైటాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను దయాకర్‌రావు పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. అలాగే, వడ్డేకొత్త పెల్లి శివారులో కారు-బైక్ ఢీకొన్న ప్రమాదంలో గంట్లకుంట గ్రామానికి చెందిన తల్లికొడుకులు జాటోత్ శాంతమ్మ, జాటోత్ వెంకన్న అక్కడిక్కడే మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కూడా పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాగా, వర్ధన్నపేట ఏరియా దవాఖాన మార్చురీలో మృతదేహాలు ఉండడంతో పోస్టుమార్టం ఆలస్యమవుతుందని కుటుంబ సభ్యులు తెలిపిన నేపథ్యంలో వెంటనే స్పందించిన మాజీ మంత్రి దయాకర్‌రావు దవాఖానకు చేరుకొని వెంటనే పంచనామా నిర్వహించాలని స్థానిక డాక్టర్లకు సూచించారు. త్వరగా మృతదేహాలు స్వగ్రామానికి వచ్చేలా చేశారు. తొర్రూరులో మార్చురీలో సౌకర్యాలు ఉన్న కూడా ఎందుకు డాక్టర్లు పోస్టుమార్టంపై నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే మార్చురీలో పోస్టుమార్టం సేవలను పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, నాయకులు సుధీర్‌కుమార్, వెంకట్రామయ్య, రవి, యాకయ్య, భిక్షపతి, అనుదీప్ పాల్గొన్నారు.

జర్నలిస్టుకు పరామర్శ..

తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ దూలం శ్రీనివాస్ ఇటీవల గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో బుధవారం మాజీ మంత్రి దయాకర్‌రావు ఆయనను పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. కాగా, ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ నేత ముప్కుర శ్రీను - కవిత దంపతుల కుమారుడు అజయ్ కుమార్ - శ్రీలేఖ వివాహ వేడుకకు మాజీ మంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, వీరారెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

తొర్రూరు, నవంబర్13 : రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి నిధులను అందిస్తూ.. వారి అభివృద్ధికి పెద్దపీట వేస్తునట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు లోని 6వ వార్డులో రూ.కోటితో చేపట్టే ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేసి, మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలతో పాటు మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులను అందిస్తునట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, నాయకులు నిరంజన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, సోమశేఖర్, సంతోష్, నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో రైతులకు న్యాయం

అయోధ్యపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు, నవంబర్13: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలతో రైతులకు న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మండలంలోని గూడూరు, అయోధ్యపురం, సీతానాగరం గ్రామాలల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఐకేపీ ఏపీఎం రవీందర్, వీవో అధ్యక్ష,కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు చిట్టె వెంకన్న, వాంకుడోత్ కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, పూజరి శంకర్, మధు పాల్గొన్నారు.

మహాలక్ష్మికి అపూర్వ స్వాగతం

పూలు చల్లుతూ తల్లీబిడ్డలకు స్వాగతం పలుకుతున్న బంధువులు

కేసముద్రం, నవంబర్ 13 : మండలంలోని కేసముద్రం విలేజికి చెందిన లక్కాకుల సత్యనారాయణ-వినోదకు ముగ్గురు కుమారులు. రెండో కుమారుడు అజయ్ నెహ్రూ-నైమిషా దంపతులకు తొలి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. ఆ ఇంట్లో మొదటి సారి ఆడపిల్ల పుట్టడంతో వారి ఆనందం అవధులు లేకుండా పోయింది. ఈ మేరకు ఇంటికి వస్తున్న చిన్నారికి, ఆమె తల్లి నైమిషాకు పూలపాన్పు ఏర్పాటు చేసి పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు.

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

నడవలేని స్థితిలో రాంబాబు

నర్సింహులపేట, నవంబర్ 13 : నరాల బలహీనతతో 15 ఏళ్లుగా మంచానికే పరిమితమైన 45 ఏళ్ల వ్యక్తికి కనీసం పింఛన్ లేదు.. సదరం క్యాపునకు పలుమార్లు దరఖాస్తు పెట్టినా ఫలితం లేదు.. అధికారుల చుట్టూ తిరిగినా కనికరించలేదు.. కనీసం వీల్ చైర్ కోసం ఎదురు చూస్తున్నాడు. నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన కూరపాటి రాంబాబు చిన్నతనం నుంచి సూరత్‌లో బట్టలు తయారు చేసే పని చేసి, 15 ఏళ్ల క్రితం నర్సింహులపేటకు వచ్చాడు. వచ్చిన నెల రోజుల తర్వాత నరల బలహీనతతో మంచానికే పరిమితమయ్యాయి. నాటి నుండి నేటి వరకు తన తమ్ముడు శ్రీనివాస్ అన్ని తానై సేవ చేస్తున్నాడు. అధికారులు స్పందించి, దివ్యాంగుల పింఛన్ అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. అలాగే, నడవలేని తనకు కనీసం వీల్ చైర్ అయినా ఇప్పించాలని వేడుకుంటున్నాడు. వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని, దాతలు ఆదుకోవాలని కోరుతున్నాడు.

కాళోజీకి నివాళి

ఇనుగుర్తి, నవంబర్13 : మండల కేంద్రంలో కాళోజీ నారాయణ వర్ధంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో బేతమల్ల చంద్రయ్య, నాగెల్లి సుధీర్, పప్పుల వెంకన్న, చిన్నాల కట్టయ్య, పింగిళి శ్రీనివాస్, జాటోత్ హరిచంద్, గండు నాగన్న, రామన్ననాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జోనల్‌స్థాయి క్రీడలు

క్రీడాకారులను అభినందిస్తున్న సీఐ

మరిపెడ, నవంబర్13 : జోనల్‌స్థాయి స్పోర్ట్స్ మీట్ మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం కొనసాగింది. మూడో రోజూ క్రీడాకారులు అదే జోరుతో ప్రతిభ చాటారు. మరిపెడ సీఐ రాజ్‌కుమార్ పాల్గొని మరిపెడ -మణుగూర్ జట్ల మధ్య కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం సీఐని నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఏవోల సంఘం ఎన్నిక

నూతన కార్యవర్గం ఇదే..

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : మండలంలోని ఏటిగడ్డ తండా రైతు వేదికలో బుధవారం తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం(టీఏవోఎస్) నూతన కార్యవర్గాన్ని సెంట్రల్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల ఉదయ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చయరాజ్, జనరల్ సెక్రటరీగా బోడ వీరాసింగ్, కోశాధికారిగా బానోత్ రాంజీ, వైస్ ప్రెసిడెంట్లుగా మాలిక్, ఏ దేవి, జాయింట్ సెక్రటరీలుగా మహేందర్, యాస్మిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా తిరుపతి రెడ్డి, జావిద్ ఖాన్, కల్చరల్ సెక్రటరీలుగా మురళీమోహన్, నర్సింహారావు, మెంబర్లుగా కుమార్, రామారావు, రాంబాబు ఎన్నికయ్యారు.

అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం

కురవి, నవంబర్ 13 : వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, మాల్యల ఆధ్వర్యంలో కురవిలోని మేక వెంకటరెడ్డి క్షేత్రంలో అధిక సాంద్రత ప్రతి సాగుపై బుధవారం క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి అవగాహన కల్పించారు. ఏవో నరసింహారావు, హార్టికల్చర్ అధికారి శాంతి ప్రియా, శాస్త్రవేత్తలు అశోక్ కుమార్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్లను కాపాడిన పోలీసులు

దవాఖానకు తీసుకెళ్తున్న పోలీసులు

కురవి, నవంబర్ 13 : మహబూబాబాద్ నుంచి బయ్యారం వెళ్లే రోడ్డులో మంగళవారం రాత్రి రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. విషయం తెలుసుకున్న కురవి ఎస్సై గండ్రాతి సతీశ్ ఘటన స్థలానికి చేరుకుని, నాలుగు గంటలు పాటు రెస్క్యూ ఆపరేషన్ చేసి క్రేన్, జేసీబీలు, గ్యాస్ కటర్స్ సాయంతో ఇద్దరు లారీ డ్రైవర్ల ప్రాణాలు కాపాడారు. గ్యాస్ కటర్స్ వాడడం వల్లన డీజిల్ ట్యాంకు పగిలి అగ్గి ప్రమాదం జరుగుతుందేమోనని ముందస్తుగా ఫైర్ ఇంజిన్‌ను రప్పించారు. ప్రతి క్షణం ఉత్కంఠగా రెస్క్యూ కొనసాగింది. బయటకు వచ్చిన ఇద్దరు డ్రైవర్లు చేతులు జోడించి పోలీసులకు మొక్కారు. గాయాలైన డ్రైవర్లను మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నర్సింహులపేట, నవంబర్ 13 : మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంత మంది అక్రమార్కులు ర్యాంప్‌లను పూడ్చివేసి ఇసుక రవాణా చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీరిశెట్టి గూడెంలో కొండచిలువ

దంతాలపల్లి, ఆగస్టు 13 : మండలంలోని బీరిశెట్టిగూడెంలో బుధవారం రైతులు కొండచిలువను చంపేశారు. గ్రామానికి చెందిన రైతు ధరావత్ నరేశ్ వ్యవసాయ భూమిలో వరి పంటను మిషన్‌తో కోయిస్తుండగా పది అడుగుల కొండచిలువ కనిపించింది. రైతులు భయాందోళనకు గురై కర్రలతో దాన్ని చంపేశారు. దీంతో స్థానిక రైతులు ఊపిరి పీల్చుకున్నారు

ఆరబెట్టిన వరి ధాన్యం మాయం

బాధిత రైతు భిక్షం

ఇనుగుర్తి, నవంబర్13 : ఆరుకాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని కల్లంలో ఆరబెడితే రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో జరిగింది. బాధిత రైతు కొమ్మనబోయిన భిక్షం కథనం ప్రకారం.. తన పొలంలో పండించిన వడ్లను ఐదు రోజుల క్రితం కల్లంలో ఆరబెట్టుకున్నాడు. అయితే, బుధవారం ఉదయం వడ్లను బస్తాల్లో నింపుకొని ఇంటికి తెచ్చుకోవడానికి పొలం వద్దకు వెళ్లగా అక్కడ ధాన్యం కనిపించలేదు. 20బస్తాల వడ్లను దొంగలు ఎత్తుకెళ్లారని, వాటి విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించినట్లు కొమ్మనబోయిన భిక్షం తెలిపాడు.

8 లీటర్ల గుడుంబా స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 13 : గుడుంబా తయారు చేసి, విక్రయిస్తున్న ఒకరిని డోర్నకల్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్సై ఉమ కథనం ప్రకారం.. గొల్లచర్లకు చెందిన పద్మ గుడుంబా విక్రయిస్తున్న సమాచారం మేరకు ఆమెను పట్టుకుని, 8 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చిల్కోడులో రక్తదాన శిబిరం

డోర్నకల్, నవంబర్ 13 : మండలంలోని చిల్కోడులో తాళ్లూరి బాబు యూత్ ఆధ్వర్యంలోతలసేమియా, సికిల్ సెల్ బాధితుల కోసం బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు తాళ్లూరి గంగాధర్ ప్రారంభించగా యువత 25 యూనిట్ల రక్తాన్ని అందించారు. కార్యక్రమంలో మంద రామారావు, బత్తుల రాజు, అనంతుల ఉపేందర్, బాలబోయిన వీరబాబు, రాచకొండ వినోద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'చిల్లర కాంటాలను అరికట్టాలి'

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : వ్యవసాయ మార్కెట్‌లో చిల్లర కాంటాలను పెట్టకుండా వెంటనే అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శంషీర్‌కు వినతి పత్రం అందజేశారు. రైతులు నేరుగా మార్కెట్‌కు వచ్చి పంట అమ్మేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీరస్వామి, నాగేశ్వరరావు, సమ్మయ్య, సారయ్య, సురేశ్, రాములు, సత్యం పాల్గొన్నారు.

VAAGDEVI PHARMACY COLLEGE
Accredited by NAAC with 'A' Grade (Autonomous)
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Contact: 8886536969, 7799096969, www.vaagdevipharmacycollege.com
VAAGDEVI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to KU Warangal.
Contact: 8309602244, 9989836567, www.vaagdeviips.org
NOTIFICATION FOR EAPCET(B) SPOT ADMISSIONS-2024-25
Few seats are available in **B.Pharmacy & Pharm-D** Courses. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for spot Admission on **16.11.2024 at 09:00am.** Along with all Original Certificates and tution fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET(B)-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 13.11.2024 **Sd/-Principal**
Khammam Road, Bollikunta, Warangal-506005. Telangana State

సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీలకే కేటాయించాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సమీక్షలో మాట్లాడుతున్న చైర్మన్ బక్కి వెంకటయ్య

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. భూ అట్రాసిటీ సమస్యలు, రెవెన్యూ, సాంఘిక సంక్షేమ, పోలీస్, ఇంజినీరింగ్, విద్యా, వైద్య వంటి పలు అంశాల పై కలెక్టరేట్‌లో బుధవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు ఆయనకు కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేస్వాగతం పలికారు. అలాగే, కాళోజీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమీక్షలో వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో దళిత భూములకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక తయారు చేసి, పంపించాలన్నారు. మూడు నెలలకోసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ తప్పని సరిగా సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డేను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేసుల నమోదుపై తహసీల్దార్ల నుంచి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజుల్లో సమగ్ర నివేదికను కమిషన్‌కు అందజేస్తామన్నారు. జిల్లా స్థాయిలో వసతి గృహాల నిర్వహణ, అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక నిర్వహణ బాధ్యతలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీ నారాయణ, రాంబాబు, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఏఎస్పీ చెన్నయ్య, అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో, అధికారులు నర్మద, హరిప్రసాద్, మధుసూదన్ రాజ్, పురుషోత్తం, నరసయ్య, స్వామి, కృష్ణవేణి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మృతురాలు కుటుంబానికి రెడ్యా పరామర్శ

నర్సింహులపేట, నవంబర్ 13 : మండలంలోని కొమ్ములవంచకు చెందిన శివరాత్రి ఉత్తరమ్మ(45) మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. ఉత్తరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు రామన్న, సోమన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని మృతదేహం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 13 : పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో బుధవారం ఓ గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. టౌన్ సీఐ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది ఉన్నాడని, అతడిని పరిశీలించగా బక్క పల్చగా ఉండి, శరీరంపై కేవలం షర్ట్ మాత్రమే ఉందని, గుర్తుపట్టడానికి ఎలాంటి ఆనవాలు లేవని తెలిపారు. అతడు కొన్ని రోజులుగా బస్టాండ్ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్నాడని, సుమారుగా 60 ఏళ్లు ఉంటాయని తెలిపారు. మృతదేహాన్ని ఏరియా దవాఖానకు తరలించామని, వివరాలకు 8712656930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

భూమి ఆక్రమించాడని మహిళ ఆందోళన

పెట్రోల్ బాటిల్‌తో ఆందోళన చేస్తున్న రాధిక

కేసముద్రం, నవంబర్ 13 : మండలంలోని పూలే సెంటర్‌లో తన తండ్రి కట్నం క్రింద ఇచ్చిన భూమిని ఓ వ్యక్తి ఆక్రమించాడని, తనకు న్యాయం చేయాలని కోరుతూ కేసముద్రం విలేజికి చెందిన సాసకండ్ల రాధిక పెట్రోల్ బాటిల్‌తో ఆందోళన చేపట్టింది. తన ప్లాట్‌ను తప్పుడు పత్రాలతో ఓ వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని మరో వ్యక్తికి అమ్ముకున్నాడని ఆరోపించింది. దాన్ని కొనుగోలు చేసిన వ్యక్తి భూమి చదును చేస్తుండగా విషయం తెలుసుకున్న రాధిక పెట్రోల్‌తో వచ్చి ఆందోళన చేసింది. అధికారులు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చేరుకొని న్యాయం చేస్తామని చెప్పి ఆందోళన విరమింపజేశారు. ఈ విషయంపై ఎస్సైని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు

'ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి'

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్, నవంబర్ 13 : కుల గణన చేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఉపేందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు రోజుకు 15 నుంచి 20 కుటుంబాలకు సర్వే చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో భిక్షపతి, రవీందర్, మల్లికార్జున్ పాల్గొన్నారు. అలాగే, డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావుకు టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సాయిబాబా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శి ఎంఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

తొర్రూరు, నవంబర్ 13 : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా ఇన్‌చార్జి దొనికెన కుమారస్వామి కోరారు. చిల్డ్రన్స్ డే పురస్కరించుకుని బుధవారం తొర్రూరులోని వివిధ పాఠశాలల్లో బాలల హక్కులపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాశ్, తొర్రూరు మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి రమేశ్‌గౌడ్, మొగుళ్ల రవీంద్రనాథ్, వేణుమాధవ్, ప్రభాకర్, భానుచందర్, నాగరాజు, గోపాల్, రాఘవరెడ్డిపాల్గొన్నారు.